రాగం :
తాళం :

రచన : డా॥ పద్మినీదేవి
సంగీతం : చిత్తరంజన్‌దాస్
గానం : శాంతాచారి

# 128. దూరతీరాలలో

ప॥ దూరతీరాలలో ఆ పిలుపు ఎవరిదో
చేరువై నా మదిని చెప్పునేదేదో
ఆ పిలుపు ఎవరిదో ॥దూర॥

చ॥1 ఎడద మలుపులలోన ఎక్కడో దాగున్న
తీయనౌ వేదనల తట్టి మేల్కొలిపేనో ॥దూర॥

చ॥2 ఏనాటివో గుండెలోతులో వసియించు
జ్ఞాపకా లీనాడు గొంతెత్తి పిలిచెనో ॥దూర॥

చ॥3 వెదురు గుబురులోన అదరేటి చిరుగాలి
కడలి కెరటాలలో సుడిపడిన విధముగా ॥దూర॥

చ॥4 జన్మాంతరాలలో చేజార విడచిన
ఆత్మబంధుత్వమే గాఢమై నిలచెనో ॥దూర॥